**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ సి.ప్రవీణ్ కుమార్**

**క్రిమినల్ పిటిషన్ నెం. 13493/2016**

**ఉత్తర్వు:**

కృష్ణ జిల్లాలోని అగిరిపల్లి పోలీస్ స్టేషన్ యొక్క క్రైమ్ నెం. 115/2016 లో ఎ-1 మరియు ఎ-8 అయిన పిటిషనర్లు పైన పేర్కొన్న నేరంలో ఐ.పి.సి సెక్షన్ 143,148,307,323,354,332 మరియు సెక్షన్ 34 ప్రకారము శిక్షార్హులైనందున అరెస్టు అయిన సందర్భంలో విడుదల చేయాలని కోరుతూ సెక్షన్ 438 సి. ఆర్. పి. సి క్రింద ప్రస్తుత దరఖాస్తును దాఖలు చేసిరి.

2. ప్రాసిక్యూషన్ కేసు ఈ క్రింది విధముగా ఉంది:

ఎస్.ఐ అగిరిపల్లి, పిటిషనర్లు మరియు మిగతా వారిపై ఈ క్రింది విధముగా రిపోర్టు ఇచ్చేను. తేదీ.06.06.2016 న ఉదయం 10.15 గంటలకు, ఎస్.ఐ అగిరిపల్లి తన సిబ్బందితో కలిసి అగిరిపల్లి గ్రామంలోని పెద్ద కొట్టాయం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎ-2 మరియు ఎ-3 నెంబరు లేని మోటార్ సైకిల్ పై వచ్చిరి.అప్పుడు పోలీసు ఎస్ఐ వాహనాన్ని ఆపి వాహనం యొక్క రికార్డులను చూపమనగా, మరియు అగిరిపల్లి పోలీస్ స్టేషన్ యొక్క జాబితాలో వారు రౌడీ షీటర్లుగా జాబితా చేయబడినందున వారిని

పోలీస్ స్టేషను కి రమ్మని ఆదేశించారు. అప్పుడు ఎస్.ఐ మరియు సిబ్బంది పై పిటిషనర్లు విరుచుకుపడ్డారు, వారిని బూతుమాటలు తిడుతూ, రికార్డులను చూపించడానికి నిరాకరించారు మరియు సమాచారం ఇచ్చేవారి అధికారిక విధులను అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో డిఫాక్టో ఫిర్యాదుదారుడితో వాగ్విదానికి దిగారు.అప్పుడు ఎ-2 తన సోదరుడు ఎ-1 ను ఫోన్ ద్వారా పిలిచి, ఈ విషయం తెలిపి సమాచారం ఇచ్చిన వాని అంతు చూడటానికి పోలీస్ స్టేషన్ కు రమ్మని కోరాడు.ఇలా ఉండగా, కర్రలు, కత్తులు, ఇనుప రాడ్లతో సాయుధులైన, ఎ-1, ఎ-5, ఎ-6, ఎ-7, ఎ-9 అక్కడికి వచ్చారు.

ఎ-1 సమాచారం ఇచ్చిన వారిని దుర్భాషలాడసాగెను. మరియు డిఫాక్టో ఫిర్యాదుదారుడిపై కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించెను.పోలీసు వ్యక్తులు జోక్యం చేసుకున్నప్పుడు, పోలీసు కానిస్టేబుళ్ల యూనిఫాంలను చింపివేసిరి.ఆ సమయంలో ఎ-2, ఎ-3, ఎ-7 అనువారలు లేడీ కానిస్టేబుల్ ను తమ చేతులతో నెట్టి, అసభ్యంగా ప్రవర్తించారు.ఈ ఆరోపణల ఆధారంగా, పై కేసు నమోదైంది.

3. పిటిషనర్ల తరపు న్యాయవాది పిటిషనర్లపై సబ్ ఇన్స్పెక్టర్ ఒఫ్ పోలీసు తప్పుడు కేసును నమోదు చేసినందుకు పిటీషనర్లు సబ్ ఇన్స్పెక్టర్ కు వ్యతిరేకముగా వేసిన రిట్ పిటిషన్ ను బట్టి ప్రస్తుత కేసు దాఖలైనదని పేర్కొనేను. సమాచారమిచ్చినతని కుమారుడికి వ్యతిరేకంగా ఎ-3 ఒక కంప్లైంట్ సమర్పించెనని, సమాచారకర్త కొడుకు , అది అగిరిపల్లి

పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐఆర్ గా నమోదు చేయబడిందని వాదించెను.పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, సమాచారమిచ్చినవారు పిటిషనర్లు మరియు ఇతర నిందితులపై పగ పెంచుకున్నారు మరియు వారిపై ప్రతీకారం తీర్చుకోవడానికి ఎదురు చూస్తున్నారు.ఇంకా, పిటిషనర్ల తరపు న్యాయవాది,తేదీ 05.09.2016 నాటికి 90 రోజుల వ్యవధి ముగిసినందున, పిటిషనర్లకు బెయిల్ కోసం అర్హత ఉందని పేర్కొనేను.పిటిషనర్లు జైలు లోపల లేరని, సెక్షన్ 167 (2) సి. ఆర్. పి. సి కింద ఉపశమనం పొందే అర్హత వారికి లేదని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ వాదనను వ్యతిరేకించిరి. పిటిషనర్లు అనేక కేసులలో ఉన్నారని మరియు వారి అభ్యర్ధన అంగీకరించినట్లయితే చట్ట ప్రక్రియను తప్పించుకునే అవకాశం ఎంతైనా ఉందని కొనసాగింపుగా పేర్కొనిరి.

4. నిందితులను అరెస్టు చేసిన తేదీ నుండి 90 రోజుల వ్యవధిలో దర్యాప్తు పూర్తి చేయడంలో మరియు చార్జిషీట్ దాఖలు చేయడంలో పోలీసులు విఫలమైతే పిటిషనర్లను విడుదల చేసే ప్రశ్నే తలెత్తదని గమనించాలి.ప్రస్తుత కేసులో, పిటిషనర్లను ఇంకా అరెస్టు చేయలేదు.ఇంకా, ఎ-1, పధ్నాలుగు నేరాలకు పాల్పడెను మరియు ఎ-8 ఐదు నేరాలకు పాల్పడెను.ఎ-1 కి సంబంధించినంత వరకు, 2015,2016 సంవత్సరంలో రెండు నేరాలు నమోదు చేయబడినవి మరియు 2014 లో మరొక నేరం నమోదుచేయబడెను. మిగిలిన కేసులు 2003 నుండి 2010 వరకు నమోదుచేసినవి.ఎ-8 కి సంబంధించినంత వరకు

2014 మరియు 2015 సంవత్సరాల్లో నేరాలు నమోదు చేయబడ్డాయి.ఎ–1 ని చూడగా అన్ని ఆస్తి నేరాలకు పాల్పడిన పేరుమోసిన నేరస్థుడు మరియు ఎ–8 కి సంబంధించినంత వరకు అగిరిపల్లి పోలీస్ స్టేషన్లో అనుమానితుడిగా పేజీ తెరవబడింది.ఇంతకుముందు పిటిషనర్లు ఇద్దరూ ముందస్తు బెయిల్ కోరుతూ సి. ఆర్. ఎల్. పి. నెం. 10171/2016 ను దాఖలు చేశారని మరియు పిటిషనర్లు అనేక కేసులకు పాల్పడుతున్నారని మరియు వారు బెయిల్ పై విడుదలైతే చట్ట ప్రక్రియ నుండి తప్పించుకునే అవకాశం ఉందని అట్టి క్రిమినల్ పిటిషన్ ను కొట్టివేసిరి.ఇప్పుడు అదే ఉపశమనం కోరుతూ ప్రస్తుత పిటిషన్ దాఖలైంది.పరిస్థితులలో ఎటువంటి మార్పులేకుండా బెయిల్/ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు దాఖలు చేయవచ్చా అనే విషయం కల్యాణ్ చంద్ర సర్కార్ వర్సెస్ రాజేష్ రంజన్ @పప్పు కేసు గూర్చి అపెక్స్ కోర్టు ముందు పరిశీలనకు వచ్చింది, ఇందులో అపెక్స్ కోర్టు ఈ క్రింది విధంగా తీర్మానించినది:

> "మునుపటి దరఖాస్తులు తిరస్కరించబడిన సందర్భాల్లో తదుపరి బెయిల్ దరఖాస్తును దాఖలు చేయడానికి వీలు ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితిలో లేదా చట్టంలో మార్పు ఉన్నప్పుడే వీలగును. దీనికి మునుపటి కేసులోని అభిప్రాయం
> గూర్చి జోక్యం అవసరము లేదా అంతకుముందు కేసులోని నిర్ణయము వాడుకలో లేనిదిగా ఉంటే వీలుకలుగును."

[1] ఏ.ఐ.ఆర్.2005 ఎస్.సి.921

5. వాస్తవములో లేదా చట్టంలో ఎటువంటి మార్పు లేనప్పుడు మరియు పైన పేర్కొన్న అపెక్స్ కోర్టు తీర్పుకు సంబంధించి, పిటిషనర్లకు బెయిల్ మంజూరు చేయడానికి నేను సుముఖముగా లేను.

6. దీని ప్రకారం, క్రిమినల్ పిటిషన్ కొట్టివేయబడింది.

------------------------------------.

**న్యాయమూర్తి సి. ప్రవీణ్ కుమార్**

తేదీ: 22.09.2016